# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం | 17 | మార్చి | 2024    పేజీలు: 10




రంజాన్ నెల క్యాలెండర్ ను శనివారం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆవిష్కరించారు... పవిత్ర రంజాన్ నెల పురస్కరించుకొని ముస్లింల ఇఫ్తార్,సహార్, నమాజ్ వేళలు ముద్రించిన క్యాలెండర్లను క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు ఆయన వెంట పలువురు నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## చౌళ్లరామారం నుండి గురజాల వరకు డబుల్ రోడ్డుకు శంకుస్థాపన



మార్చి16 అడ్డగూడూరు ప్రజా జ్యోతి న్యూస్ ః: తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం మూడు జిల్లాల ప్రాంతీయత్వాన్ని కలిగి ఉంటుంది ఆరు మండలాలు సూర్యాపేట జిల్లాలో ఉండగా శాలిగౌరారం మండలం నల్లగొండ జిల్లాలో ఉండగా,యాదాద్రి భువనగిరి జిల్లాలో అడ్డగూడూరు మోత్కూర్ మండలాలు ఉన్నాయి.శాలిగౌరారం మండలం గురజాల నుండి అడ్డగూడూరు మండలంలోని మా నాయకుంట,అడ్డగూడూర్ మీదుగా చౌళ్ళరామారం వరకు రెండు వరసల రహదారి డబుల్ రోడ్డు నిర్మాణానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చౌళ్లరామారం అడ్డగూడూరు క్రాస్ రోడ్ వద్ద శిలాఫలకాన్ని శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడవకముందే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో నాలుగు అమలు చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు గ్రామాల అభివృద్ధి జరగాలంటేరవాణా సౌకర్యం ఉండాలని,నకిరేకల్ నల్గొండ

..మిగతా 2లో



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు
# అన్ని చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో పార్లమెంటు ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్

పార్లమెంటు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించి పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు, వివిధ రకాల ప్రచార సామాగ్రిలు తొలగించాలి

నల్లగొండ మార్చి 16(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసినందున జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో పార్లమెంటు ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నుండే పార్లమెంటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున తక్షణమే పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు, వివిధ రకాల ప్రచార సామాగ్రిలు తొలగించాలని, 24, 48 ,72 గంటలలో తొలగించాల్సిన వాటిని సకాలంలో తొలగించాలని, ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీని తక్షణమే పని ప్రారంభించేలా చూడాలని, నివేదికలను

..మిగతా 2లో

## మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ సమర్థవంతంగా చేపడుతాం

లోక్ సభ ఎన్నికల విధివిధానాలను వివరించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2



## అన్న రఘువీర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా..!

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

2



# చౌళ్లరామారం నుండి గురజాల వరకు డబుల్ రోడ్డుకు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి...

వెళ్లాలంటే ఒకప్పుడు చుట్టూ తిరిగి వెళ్లే వాళ్ళమని మొదటగా రోడ్డు నిర్మాణాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధికి బాటలు వేయాలనే సంకల్పంతో ఈ రెండు లైన్ల రోడ్డును కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాకారంతో 25కోట్ల రూపాయలు మంజూరు చేయించుకొని ఈ రోజు భూమి పూజ నిర్వహించుకోవడం ఎంతో శుభ పరిణామమని ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ నెరవేరబోతుందని అది కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యమైందని ప్రజలు గుర్తించాలన్నారు.సకల సంపదలు గల తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ దొంగలు దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పట్టించారన్నారు తుంగతుర్తి నియోజకవర్గ స్థానిక బిడ్డనైనందుకు ఈ ప్రాంతంలోని సమస్యలన్నీ తెలిసినవాడిగా ఒక్కొక్కటి పరిష్కార దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేసేలా తుంగతుర్తి ప్రాంతాన్ని తీర్చిదిద్దుతానని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్,టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి,సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల నిరంజన్ రెడ్డి,పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి,డా గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి,పాశం సత్యనారాయణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు వల్లంబట్ల రవీందర్రావు,పట్టణ అధ్యక్షుడు సోమిరెడ్డి,మాజీ సర్పంచ్ నిమ్మన గోటి జోజి,సాగర్,పాండు, జానకిపురం ఎంపిటిసి మొర్రి బాలమ్మ,వినోద,వీరలక్ష్మి,యశోద,భువమ్మా,నవీన్,మందుల సోమయ్య,ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న రఘువీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా..!

**ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

హాలియా,మార్చి16(ప్రజాజ్యోతి) : జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారతదేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని గుర్రంపూడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా జైవీర్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్న కుందూరు రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని ఆయన చెప్పారు.అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు ఎ విధంగా కష్టపడి అత్యధిక మెజారిటీని నియోజకవర్గం నుండి నాకు ఇచ్చారో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు లభిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి,డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్ జడ్పిటిసి గాలి సరిత రవికుమార్ గౌడ్,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

ఎప్పటికప్పుడు పంపించాలని, ఎన్నికలకు సంబంధించి తప్పనిసరిగా రూపొందించే సామాగ్రి, ఇతర సామాగ్రి పై దృష్టి సారించాలని, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉపయోగించుకునే విధంగా ముందు నుండి చర్యలు చేపట్టాలని, ఏ ఒకరి నుండి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే స్పందించాలని, కంట్రోల్ రూమ్ ల ఏర్పాటుతోపాటు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు తక్షణం పని ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ తో




పాటు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియా తో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని, సువిధ ద్వారా ఇచ్చే అన్ని అనుమతులకు తగు ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధ్య చట్టం కింద 129 సెక్షన్ పై అందరికీ అవగాహన కల్పించాలని, శాంతి భద్రతలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బందోబస్తు ప్రణాళిక, ఎన్నికల వెబ్ పోర్టల్ అప్డేట్ చేయడం, నగదు, మద్యం సీజ్ చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళి తు.చ తప్పకుండా అమలు చేయడం, ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ లు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన, ఎస్పీ చందనా దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏ ఆర్ ఓ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# మిల్లర్ల వైఖరిని నిరసిస్తూ.... రోడ్డెక్కిన అన్నదాతలు

**బాదలాపురం, శెట్టిపాలెం వద్ద రాస్తారోకో**

మిర్యాలగూడ, మార్చి 16, ( ప్రజా జ్యోతి ): వర్షాలు లేవు... సరిపడా సాగునీరు అందలేదు.... బోర్ల కింద వ్యయ ప్రయాసలకు ఓర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాత అరిగోస పడాల్సిన దుస్థితి నెలకొంది.... సిండికేట్ గా మారిన మిల్లర్లు రేటు తగ్గించి... తేమ, రంగు, మట్టిపెల్లలు ఉన్నాయంటూ కుంటి సాకులతో... రైతును దోచుకునే ప్రయత్నాలు చేస్తుండం తో... ఆగ్రహించిన రైతు.. రోడ్డెక్కి నిరసన బాట పట్టిన కార్యక్రమం శనివారం మిర్యాలగూడ మండలంలోని బాధలాపురం, వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం వద్ద చోటుచేసుకుంది. వివిధ గ్రామాలకు చెందిన రైతులు ధాన్యం అమ్ముకునేందుకు బాధలాపురం యాద్గారి పల్లి రోడ్ లో ఉన్న మిల్లుల వద్దకు, మిర్యాలగూడ శివారులోని శెట్టి పాలెం వద్దకు చేరుకున్నప్పటికీ, మూడు రోజులుగా మిల్లు యాజమాన్యాలు కొనుగోలు నిలిపివేశారని ఆరోపిస్తున్నారు. ఒకవేళ కొనుగోలు




చేసిన ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే 4 నుండి 5వందల కోత విదిస్తున్నారని పైగా తేమశాతం రావట్లేదని, ధాన్యం రంగు మారిందని, మట్టి గడ్డలు వస్తున్నాయంటూ రకరకాల కొర్రీలు పెడుతూ ధాన్యం ధరలో కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు సాగు నీరందక, భూగర్భ జలాలు అడుగంటిపోయి 5 ఎకరాలు ఉన్న రైతు కూడా కేవలం రెండెకరాలకే పరిమితమయ్యారని తెలిపారు. అయినా ఇంతటి దుర్భర పరిస్థితుల్లో కూడా ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు వస్తే మిల్లర్లు కొనుగోలు చేయకుండా మిల్లులకు తాళాలు వేసుకోవడం తో నడిరోడ్డుపైనే ధాన్యం వాహనాలను నిలుపు చేసుకుని, రేయింబవళ్ళు కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. రోజుల తరబడి నిరీక్షిం చాల్సిరావడంతో ట్రాక్టర్ల కిరాయిలు . గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టుబడి కూడా వెళ్లే పరిస్థితి లేదని ఆక్రందన వ్యక్తం చేస్తున్నారు. రైతుల రాస్తారోకోతో కోదాడ- జడ్చర్ల, అద్దంకి - నార్కట్ పల్లి రహదారులపై భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకొని రైతులతో, మిల్లర్స్ తో మాట్లాడారు. ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామంటూ రైతులను సముదాయించడం తో ఆందోళన విరమించారు. అధికారుల ఆదేశాలు బేఖాతరు:- రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దంటూ శుక్రవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు రైస్ మిల్లర్స్ తో సమావేశం జరిపి ఆదేశాలు ఇచ్చారు.అయినప్పటికీ అధికారుల ఆదేశాలు భేఖాతరు చేస్తూ మిల్లర్స్ యధావిధిగా తమ వైఖరి కొనసాగిస్తుండడంతో రైతులు ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొంది.

# మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ సమర్థవంతంగా చేపడుతాం

**లోక్ సభ ఎన్నికల విధివిధానాలను వివరించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 16(ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికలు చేపట్టేందుకు ఈసీఐ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోక్ సభ ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై యస్.పి రాహుల్ హెగ్డే,అదనపు కలెక్టర్ బి.ఎల్. లత తో కలసి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసిఐ తేదీ.16.3.2024న మద్యాహ్నం 3.00 గంటలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు.గెజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18.4.2024 న, నామినేషన్ల చివరి తేదీ 25.4.2024న, నామినేషన్ల పరిశీలన 26.4.2024 ఉంటుందని, పోటీ అభ్యర్థులు ఉపసంహరణ తేదీ.29.4.2024న ఉంటుందని తెలిపారు. పోలింగ్ నిర్వహణ తేదీ.13.5.2024 అలాగే తేదీ 4.6.2024న కౌంటింగ్ నల్గొండలో ఉంటుందని తెలిపారు. 13-నల్గొండ పరిధిలోని 89-హుజూర్ నగర్, 90-కోదాడ, 91-సూర్యాపేట,అలాగే 14- యాదాద్రి భువనగిరి పరిధిలోని 96-తుంగతుర్తి (ఎస్ సి) ఉందని తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో 1201 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని అలాగే జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో పురుష ఓటర్లు 487234,మహిళ ఓటర్లు 509205,ట్రాన్స్ జెండర్స్ 54 అలాగే సర్వీస్ ఓటర్లు 470,ఎన్ ఆర్ ఐ ఓటర్లు 102 మొత్తం కలసి 997065 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిదంగా నాలుగు నియోజక వర్గాల్లో వికలాంగులైన పురుష ఓటర్లు 9814 మంది, మహిళ ఓటర్లు 7380 మొత్తం 17195 మంది ఉన్నారని అన్నారు. జిల్లలో ఎన్.ఆర్.ఐ పురుష ఓటర్లు 83 మంది,మహిళ ఓటర్లు 19 మొత్తం 102 మంది ఉన్నారని తెలిపారు.అలాగే నాలుగు నియోజక వర్గాల్లో 112 రూట్స్ ఏర్పాటు , సెక్టార్ అధికారులు 123 మందిని నియమించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 1201 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు చేపట్టేందుకు బి.యులు 2691, సి.యు.లు1738 వివిప్యాట్స్ 1849 మొదటి లివల్ ఎఫ్.ఎల్.సి చేపట్టామని అలాగే 18 క్యాటగిరీలలో సిబ్బందికి శిక్షణ అందించామని తెలిపారు.అదేవిదంగా 16 మద్యాహ్నం 3.00 గంటల నుండి మోడల్ కోడ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని జిల్లాలో 12 ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి 12,వి ఎస్ టి 4,వివిటి 4 మొత్తం 32 టీమ్స్ ఏర్పాటు చేశామని నిర్దేశించిన ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు.ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు 6635 మంది సిబ్బందిని సిద్ధం చేశామని అట్టి వివరాల డేటా ముఖ్య ఎన్నికల అధికారి సైట్ లో పొందు పరిచామని తెలిపారు.పార్ల మేంటు ఎన్నికల్లో ఈ సి ఐ నిబంధనల మేరకు 85 సంవత్సరాలు పైబడిన వారందరికీ , 40 శాతం అంగవైకల్యం ఉన్న వారందరికీ హెూమ్ ఓటింగ్ చేపడతామని అలాగే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి కి ఈ డి సి సర్టిఫికేట్ తో పని చేసే చోట ఓటు హక్కు వినియేగంచుకోవచ్చన్నారు.ఇతర జిల్లాల ఆదికారులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల విదంగా లోక్ సభ ఎన్నికలు కూడా పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా నిర్వహిస్తాని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా చేపట్టినందుకు జిల్లాకు అవార్డు అందుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.అనంతరం యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఎన్నికలు సమర్థవంతంగా చేపట్టేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడతామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్,డిఇఓ ఆశోక్, డి.ఈ.ఈ మల్లేశం,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా రాస్తారోకో..

**లోకసభ ఎన్నికలకు ముందు రాజకీయ కక్షతోనే అరెస్టు..**
**శుక్రవారం రాత్రి ఒక ఆడబిడ్డ అరెస్ట్ దారుణం...**
**ఇది ఖచ్చితంగా తెలంగాణపై దండయాత్ర..**
**బీజేపీ నీచ రాజకీయాన్ని ప్రజలు గమనిస్తున్నారు..**
**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..**



దేవరకొండ,మార్చి 16(ప్రజా జ్యోతి ): ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పట్టణంలో రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా ఈ డీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా దేవరకొండ పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం అని ఆయన ధ్వజమెత్తారు .రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు.ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఇంచుక మందం కూడా కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు.ఈ వ్యవహారం పై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు. కవిత ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు నాయక్ పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య, మాధవరం జనార్ధన్ రావు,మునగాల అంజి రెడ్డి,తోట కురి పరమేష్,అరేకంటి రాములు,పల్స వెంకటయ్య, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరాం, రమా వత్ రమేష్,రాఘవ చారి,ఎర్ర యాదగిరి, రమావత్ నర్సింహా,సిరాసనవడా శ్రీను,గెలమోని శ్రీను, గొర్ల శ్రీనివాస్ యాదవ్,రంగా రెడ్డి, జయప్రకాష్ నారాయణ,మహమ్మద్ రైస్,సత్తార్,జనీబాబా,వాడిత్య బాలు, బాబా,గొడుగు వెంకటయ్య, శ్రీను,పల్స్ కటం గౌడ్,చెల్లమల్ల విజయ్,బొడ్డుపల్లి మహేందర్,పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు,,ఎర్ర విజయ్,నాగరాజు, జమిర్, రవి,గుండాల వెంకట్, కదరీ మల్లేష్,వెంగల్ రావు, సంజీవ,చంద్రమౌళి,హరికృష్ణ, వెంకటేష్, దిప్ల, రూప్ల, నజీర్,ప్రవీణ్,శ్రీను,తదితరులు ఉన్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి- ఆలకుంట్ల బాలకృష్ణ



నాగారం మార్చి 16 ప్రజా జ్యోతి: వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి ఎంపీ టికెట్ కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెరలను విస్మరించడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెరలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. వడ్డెర సంఘం అభివృద్ధికి వచ్చేస్తానని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు.


ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర వెంకన్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండుగుల సైదులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరగ దిండ్ల అంజయ్య జిల్లా కార్యదర్శిలు లక్ష్మణ్ నాగరాజు ఉద్యోగ విభాగం జిల్లా అధ్యక్షుడు కలింగం వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదువాలి

**ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ**

నార్కట్ పల్లి మార్చి 16( ప్రజా జ్యోతి) : పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్దంగా ఇష్టంతో చదవాలని ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సూచించారు. శనివారం నార్కట్పల్లి మండల కేంద్రంలోని ఉన్న గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్యర్యంలో భవిష్యత్తు ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత పలు కోర్సులు వాటితో భవిష్యత్తుపై అవగాహన పెంచేలా పుస్తకాన్ని రూపొందించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్స్ పాల్ అశోక్ పాఠశాల ఉపాద్యాయులు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





# మెడికల్ విద్యార్థికి ఆర్థిక సహాయం



కోదాడ రూరల్ మార్చి 16 ( ప్రజా జ్యోతి ): పిడమర్తి రంజిత్ తల్లిదండ్రులు గాంధీ-లక్ష్మి కీ ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థికి కాకతీయ సేవా సమితి కోదాడ తరపున ముత్తవరపు పాండురంగారావు గారి ఇంట్లో జరిగిన కమ్మ సామాజిక వర్గ సమావేశంలో మాజీ మంత్రివర్యులు కమ్మ సామాజిక వర్గ పెద్దలు శ్రీ వీరేపల్లి లక్ష్మీనారాయణ రావు గారు పంపించిన రూ. లక్ష ఆర్థిక సహాయం చెక్కు అందించటం జరిగింది. సంబంధిత చెక్కులను కాలేజీ పేరున కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెద్దనాటి వెంకటేశ్వరరావు ,పెద్దలు రావిళ్ళ సీతారామయ్య గారు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ గారు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు గారి చేతుల మీదుగా ఇచ్చారు. సహాయం పొందిన మెడికల్ విద్యార్థిని బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడాలని, దురలవాట్లకు లోను కావద్దని సూచించారు. కాకతీయ సేవా సమితి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని భవిష్యత్తులో కూడా ఆర్థికంగా వెనుకబడి చదువులో బాగా రాణించే విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా పెదనాటి వెంకటేశ్వరరావు గారు తెలిపారు. కాకతీయ సేవా సమితి సహాయం చేస్తాము తెలియజేశారు తమవంతుగా పేద విద్యార్థులకు ఎప్పుడూ అండగా ఉంటామని కమ్మ సామాజిక వర్గం మొత్తం కూడా అన్ని కులాలను కలుపుకొని సహాయం చేయడంలో ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్ ట్రెజరర్ పోటు రంగారావు, ఉపాధ్యక్షులు మార్తి మాధవరావు గారు, కార్యదర్శి కనగాల నాగేశ్వరరావు గంటా సత్యనారాయణ గారు, కొత్త బ్రహ్మయ్య ,గారు మందరపు శేషు, పిఏసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు గారు సామినేని రమేష్ గారు ,గుల్లపల్లి సురేష్ మల్లెల బ్రహ్మయ్య, మేకల వెంకట్రావు అడ్వకేట్ ,కాకర్ల వెంకటేశ్వరరావు అడ్వకేట్, జనపనేని కృష్ణారావు ,విద్యార్థి తల్లిదండ్రులు తదితర పెద్దలు పాల్గొన్నారు..



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు**

ఆలేరు, మార్చి 16, (ప్రజా జ్యోతి): మార్చి 16 అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆ సంఘం పట్టణ శాఖ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపు నూరి వీరేశం, పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్, మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్, జిల్లా నాయకులు సముద్రాల సత్యం, గంప కృష్ణ, గందె అంజయ్య, సి సొల్లేటి ప్రకాష్, మంచన మల్లేశం, ఎర్రం బాలేష్, గంప శ్రీవేద్ తదితరులు న్నారు.

# నూతన హొటల్ (జి వి ఆర్ )ప్రారంభం



మోతె మార్చి 16 ( ప్రజాజ్యోతి ): మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ వద్ద శనివారం జి వి ఆర్ హొటల్ ను పొదిల్ల ప్రదీప్ కుమార్ (అడ్వకేట్ )ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ... హొటల్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రుచికరమైన వంటకాలు అందిస్తుందన్నారు .తదనంతరం హొటల్ నిర్వాహకులు మాట్లాడుతూ...ఇరువై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ సరసమైన ధరలకే అందిస్తాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో హొటల్ నిర్వాకులు గణేష్,వెంకన్న రాంబాబు,గాయం చంద్రశేఖర్ రెడ్డి,రాకేష్ రెడ్డి వంశి,రెడ్డి హరికృష్ణ,ముద్ద వెంకన్న,శిగ సీను,శిగ వీరస్వామి, కొల్లు,బిక్షం,గడ్డం లింగారెడ్డి,అనంతుల అంజి, బొడ్డు వెంకట్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండ మల్లేపల్లి మార్చి 16 (ప్రజా జ్యోతి): కొండ మల్లేపల్లి పట్టణం లో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను, ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి , ఎంపిటిసి జగన్ నాయక్ కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముడవత్ మంగ్య నాయక్, బూడిద మల్లేశ్, ఎండీ ఖదీర్,సుక్య నాయక్, గణేశ్ తోటపల్లి కృష్ణ ,తోటపల్లి కలమ్మ , రమేశ్, మోత్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

- కవిత అరెస్టుకు నిరసనగా ధర్నా
- బిజెపి నీచ రాజకీయాలు మానుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



హాలియా,మార్చి16(ప్రజాజ్యోతి) : ఢిల్లీ లిక్కర్ స్కాం కేస్ లో ఈడి అధికారులు శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. శనివారం హాలియా పట్టణంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రధాన సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి భగత్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామికం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈడిని తన సొంత జేబు సంస్థలా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ కు ఒక రోజు ముందు కవితను అరెస్టు చేయడం బిజెపి దగాకొరు, దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న చర్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కవిత అరెస్ట్ సాకుతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఓట్లు దండుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల క్షుద్ర రాజకీయాలను సాగనివ్వమని హెచ్చరించారు. కవిత అరెస్టుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితకు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,తాటి సత్యపాల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బిక్షా నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఊర్లగొండ వెంకటేశ్వర్లు,సురభి రాంబాబు,ఎంపీటీసీ బత్తుల నరేందర్,యూత్ అధ్యక్షుడు సైదాచారి,బందిలి సైదులు, దుర్గారావు,మాతంగి కాశయ్య, మెరుగు రామలింగయ్య, బూడిద హరికృష్ణ,కృష్ణారెడ్డి,రమేష్ నాయక్, రావులపాటి ఎల్లయ్య,శ్రీకర్ నాయక్,బూడిద శేఖర్,శ్రీను,కార్తీక్, శంకర్,రవి టిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిష్టా మహోత్సవానికి అంకురార్పణ.....





కోదాడ టౌన్ మార్చి 16( ప్రజా జ్యోతి): పట్టణంలోని ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణము గావించుకుని సకల దేవత విగ్రహాల ప్రతిష్టకు ముస్తాబయింది ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించబడును ఈ నేపథ్యంలో మొదటి రోజైన శనివారం ఉదయం స్వామివారి అనుజ్ఞ స్వీకరించి బాలలయం నుండి నాభి శిల బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి రామ్మూర్తి నగర్ లో గల యాగశాల వరకు శోభాయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా యాగశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పండితులచే సుసంభాషణలు నిర్వహించబడ్డాయి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టా కార్యక్రమాలకు అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్తలు నాకు బండి రంగా రంగనాథ్, ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు వెంకటనారాయణ, మరి నారాయణరావు, పందిరి సత్యనారాయణ ,బొలిశెట్టి కృష్ణయ్య, వెంపటి మధు, దంతాల నాగయ్య దమయంతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోషణ పక్షోత్సవాలు

హుజూర్ నగర్ , మార్చి 16 (ప్రజా జ్యోతి): పోషణ పక్షం -2024లో భాగంగా మండల పరిధిలోని శ్రీనివాసపురంలో సెక్టార్ లెవెల్ పోషణ పక్షం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ వి.హేమాదేవి పాల్గొని మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలు సమతుల ఆహారం తీసుకొని ఆరోగ్యకరమైన జీవితానికి బాటలు వేసుకోవాలని, తక్కువ బరువుతో పిల్లలు పుట్టకుండా ఉండాలి అంటే గర్భిణీలు, బాలింతలు నిర్దేశించిన మెనూ ప్రకారం ఫుడ్ తీసుకోవాలన్నారు. పోషణ లోపం అనే సమస్య బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పోషణతో కూడిన ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రతను పాటించాలని, 0-6 సంవత్సరాల పిల్లలకు బరువు, ఎత్తును తీయడం ద్వారా పోషణ లోపంను గుర్తించి పోషకాహార చికిత్స అన్నది అంగన్వాడి కేంద్రాలలో అందించబడుతుందని, పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న పదార్థాలు తీసుకోవాలని, ప్రతి



ఒక్కరు చిరుధాన్యాలు వాడాలని, ఇంట్లో ఆకుకూరలు పెంచుకోవాలని సూచించారు. ఫుడ్ ఎగ్జిబిషన్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడి టీచర్లు మంజుల, పార్వతి, సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పరీక్ష జరిగే సెంటర్లను పరిశీలించిన అధికారులు

మోతె మార్చి 16 ( ప్రజాజ్యోతి ): ఈనెల 18వ తారీఖున జరగబోయే పదవ తరగతి రెండు పరీక్ష కేంద్రాలను ఎంఈఓ గోపాలరావు తో పాటు ఎమ్మార్వో సంఘమిత్ర, ఎంపీడీవో హరిసింగు లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ...మోతె మండలంలో రెండు సెంటర్లు ఉండగా మోతె సెంటర్లో 108 మందిని మామిళ్ళ క సెంటర్లో 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని అన్నారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలోని మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తరగతి గదుల్లో ఫ్యాన్లు, ప్రతి గదికి వెంటిలేషన్,సిసి కెమెరాలు ఏర్పాటును పరిశీలించి ఆశా భావం వ్యక్తం చేశారు. బాలికలను చెక్ చేయడానికి మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని గంట ముందు ప్రతి ఇన్సులేటర్ ముందుగా సెంటర్ కి రావాలని మొబైల్ ఫోన్లను సెంటర్లో అనుమతి లేదని అధికారులు సెంటర్ చీఫ్ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మామిళ్ళ గూడెం చీఫ్ శ్రీనివాస్, మోతె సెంటర్ చీఫ్ సూర్యనారాయణ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు రాంజీ నాయక్ 50 కిలోల బియ్యం సాయం



రాజాపేట, మార్చి 16 (ప్రజా జ్యోతి ) : రాజాపేట మండలంలోని పుట్టగుడెం గ్రామంలో మృతిచెందిన మాడోత్ బుచ్చ నాయక్ కుటుంబానికి శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రాంజీ నాయక్ చౌహాన్ మనోధైర్యం కల్పిస్తూ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆకుటుంబం ఆర్థిక పరిస్థితిని గమనించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో తండ పెద్దమనిషి లచ్చా నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు నాయక్, మండల నాయకులు రమేష్ నాయక్, జిల్యా నాయక్, శ్రీకాంత్ నాయక్, బీచ్చు నాయక్, కార్తీక్, కల్లి తదితరుల పాల్గొన్నారు.

క్షణికావేశం అనర్థాలకు మూలం:
- రాజీ మార్గమే రాజమార్గం



హుజూర్ నగర్, మార్చి 16 (ప్రజా జ్యోతి): అన్ని అనర్థాలకు మూలం క్షణికావేశమేనని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులను, న్యాయవాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజీ మార్గమే రాజమార్గమని తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకున్నట్లయితే ఇరుపక్షాల మధ్య వివాదాలు, మనస్పర్థలు తొలగిపోయి స్నేహబంధాలు మెరుగుపడతాయన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజున ఒక్క రూపాయికి ఎంత విలువ ఉంటుందో ఇంకా నాలుగు ఐదు సంవత్సరాల తర్వాత కూడా అదే రూపాయికి అదే విలువ ఉంటుందని ఆ విలువలో ఎటువంటి మార్పు ఉండదని, అందువల్ల ప్రామిసరీ నోటు కేసులలో డబ్బులు లావాదేవీల కేసులలో పంతాలకు, పట్టింపులకు పోకుండా ఇరుపక్షాలు పట్టువిడుపు దోరణిలో వ్యవహరించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు నిల్, క్రిమినల్ కేసులు 1850 రాజీ అయ్యాయి. కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించవలసిన రూపాయల బకాయిలను వివిధ బ్యాంకులకు చెల్లించారు. యాక్సిడెంట్ పరిహారం 1,95,000, బ్యాంకు లోన్స్ రికవరీ 7,000 రూపాయలు, వివిధ కేసులలో కక్షిదారులు జరిమానాల రూపంలో 4,95,000 రూపాయలను కోర్టుకు చెల్లించగా వాటిని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చల్లా కృష్ణయ్య, కమతం నాగార్జున, జుట్టుకొండ సత్యనారాయణ, గొట్టే ప్రశాంత్, పాలేటి శ్రీనివాసరావు, బానోతు శంకర్ నాయక్, అదనపు పి.పి. బొబ్బా కోటిరెడ్డి, ఏ.జీ.పీ. ఉప్పల గోపాలకృష్ణమూర్తి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎం.ఎస్. రాఘవరావు, కుక్కడపు నరసింహ రావు, కొట్టు సురేష్, వెంకటేష్ నాయక్, శ్రీను నాయక్, రామ లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, మహిళా న్యాయవాదులు ప్రదీప్తి, రమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, వివిధ బ్యాంకుల అధికారులు, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో బీర్ల మంజూరు చేసిన సి.సి రోడ్లు పనులు ప్రారంభం



రాజపేట మార్చి 16 (ప్రజా జ్యోతి) : రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి డి. ఎం. ఎఫ్. సి.నిధులు రూ.15 లక్షల సి.సి రోడ్లు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంజూరు చేసిన సి.సి.రోడ్ల పనులు శనివారం ప్రారంభించారు. బీర్ల అయిలయ్య కి రఘునాథపురం గ్రామశాఖ ప్రజలు హర్షంవ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం ఎంపీటీసీ బుడిగ రేణుక , మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రావణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బల్ల యాదేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు డొంకెన భాస్కర్, బల్ల మురళి, సంపత్ ప్రశాంత్, మధు, లాలయ్య, చిన్న పోశయ్య, గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



తిరుమలగిరి మార్చి 16 (ప్రజా జ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను అక్రమ అరెస్టు నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై సుమారు గంటసేపు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తిరుమలగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి. ఎంపీపీ నెమురుగొముల స్నేహలత మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే పార్లమెంటు ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవితను కావాలనే ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడి అధికారులు ప్రధానమంత్రి మోడీ సూచన మేరకే అక్రమంగా అరెస్ట్ చేశారని వారన్నారు అరెస్ట్ చేసిన కవితను వెంటనే విడుదల చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చ రించారు పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను భయాందోళనకు గురి చేయడానికి కావాలనే కుట్రపూరితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడి అధికారులచే అక్రమంగా అరెస్టు చేయించిందని వారు అన్నారు అక్రమ అరెస్టులతో బి ఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఆపడం రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీతో పాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తో కాదని వారన్నారు ఎన్నికల్లో తమ పార్టీ కార్యకర్తలు సైనికులవలే పనిచేసి బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తారని అని చెప్పారు ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తే ఊరుకునేలేదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుపటి రవీందర్ యాకూబ్ నాయక్ కౌన్సిలర్ కుదురుపాక శ్రీలత రాములు మాజీ సర్పంచులు ఆకుల వీరయ్య శ్రీను నాయక్ బల్ల వెంకన్న పత్తేపురం త్రిశుల్ మొదెపు వీరయ్య మద్దెల చిన్ని గంట యాకోబు దాసరి ప్రకాష్ ఎం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సాంప్రదాయబద్ధంగా పాయసం ప్రత్యేక హోమం

నేడు యంత్ర ధ్రువమూర్తి స్థాపనలు

రాజపేట, మార్చి 16 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని రేణికుంట రెవెన్యూ పరిధిలో నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు జరిగాయి. ఈ ప్రత్యేక పూజలు ఆలయ ట్రస్ట్ సభ్యులు పాల్గొనగా బిక్కవోలు కేశవాచార్యులు ఆధ్వర్యంలో గౌతమ్ ఇతర అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సంకల్పం, సప్త కలశారాధన, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన హోమం, దివాసం, గృహితం, సప్త కలశ స్నపనం, జలాధివాస ప్రధాన హోమం, "పాయసం" సంతనార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమంలో పాల్గొన్న వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని అర్చకులు తెలిపారు. జలాధివాసం, మహా కుంభాభిషేకం, అర్చన, తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యావాచనం, అగ్ని మధనం, ప్రధాన కుమార్చనలు, షట్కుండ ప్రణయనం, ప్రధాన హోమములు, అలంకారంలు, పంచశయాధివాసములు, చతుర్వేద స్వస్తి, సర్వ దేవత ఆహ్వానం, ప్రధాన హోమములు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూర కళ్యాణి బద్రీనాథ్, కుంబాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు




రాజపేట, మార్చి 16 (ప్రజా జ్యోతి) : రాజపేట మండలంలోని రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు భక్తుల కోసం ఈ శిబిరం కొనసాగుతుందని వైద్యాధికారిని సుప్రియ తెలిపారు. ఆలయ ట్రస్ట్ ఈ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక గుడారం ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు, డీహైడ్రేషన్ కాకుండా అవసరమయ్యే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, భక్తులకు అవసరమయ్యే మందు గోళీలు, టానిక్ లను అందజేస్తున్నారు. అవసరమైన సలహాలు సూచనలు ఇసున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, కవిత, ఆశ వర్కర్లు కరుణ, విజయ, రేణుక తదితరులు ఉన్నారు. క్యాంపు ఏర్పాటు చేయడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూశాఖ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ, ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

# వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సంస్థాన్ నారాయణపురం, మార్చి 16, (ప్రజాజ్యోతి) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలనలో 6 గ్యారంటీలను అమలు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు ,కార్యకర్తలు ఈ పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వంద రోజులలోనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని ,స్వేచ్ఛాయుత వాతావరణంలో సాగుతుందని తెలిపారు. గతంలో కేసీఆర్ ని కలవడానికి కూడా కనీసం ఎమ్మెల్యేలకు అవకాశం లేక పోయేదన్నారు. నేడు సామాన్య ప్రజలు కూడా ముఖ్యమంత్రిని కలుస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇలాంటి అవకాశాలు ప్రజలకు లభిస్తాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను ప్రజలకు అంది ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, నాయకులు రత్తుపల్లి యాదయ్య, మీనుగు గోపాల్, అంతటి స్వామి, ఏపూరి శివయ్య, చిలువేరు కృష్ణ, అబ్బన గోని వంశీ ,నాగదేవత నరసింహ, శివ, రేవనపల్లి గోపాల్, కదారి శంకరయ్య, బిక్షపతి, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ సర్టిఫికెట్స్ మిస్సింగ్

తిరుమలగిరి మార్చి 16 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం పరిధిలోని గుండెపురి గ్రామం తండా కు చెందిన భూక్య సోమ్లు అనంతారం నుండి తిరుమలగిరి కి వస్తుంటే మార్గం మధ్యలో అతని టెన్త్ క్లాస్ మెమో, ఇంటర్మీడియట్ మేమో డిగ్రీ సర్టిఫికెట్స్ అతని స్టడీ కండక్ట్ పోయినాయి ఎవరికైనా దొరికితే 9989078317 నెంబర్ కు కాల్ చేయగలరు

# ఎర్రబెల్లిలో మార్చి18-20 వరకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నిడమనూరు,మార్చి16(ప్రజాజ్యోతి): మార్చి 23,24, 25,26తేదిలల్లో జరుగనున్న ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఎర్రబెల్లి గ్రామంలో మార్చి18,19, 20తేదిలల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు.జిల్లా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహకులు పగిళ్ల శివ, దూసరి మహేష్ గౌడ్ లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రబెల్లి గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం మార్చి 18నుంచి మార్చి20వరకు ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే వారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి పోటీలో పాల్గొని తెలిపారు.ఈకబడ్డీ పోటీల నిర్వహకులు పగిళ్ల శివ(9848641823),దూసరి మహేష్ గౌడ్(9010612592),కొండల్ -9603005060,మల్లికంటి కోటేష్ ,జక్కలి లింగయ్యలకు సంప్రదించాలని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు బహుకరణ

రాజాపేట, మార్చి 16 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం గ్రామ మాజీ వార్డ్ మెంబర్ మార్కశివ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అంద జేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామ యువకులు అనిల్ ,మనీ, జ్ఞానేందర్ ,రమేష్, రాజు, భాస్కర్,శ్రవణ్, పాల్గొన్నారు.



అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి హాల్ టికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# షీ టీం ఆధ్వర్యంలో ఈవిటీజింగ్, సోషల్ మీడియాపై అవగాహన సదస్సు

మిర్యాలగూడ, మార్చి 16, (ప్రజాజ్యోతి): జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశానుసారం పట్టణంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో శనివారం ఈవిటీజింగ్,సోషల్ మీడియా పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మిర్యాలగూడ షీ టీం ఎస్సై కోటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు సోషల్ మీడియా,ఈవిటీజింగ్, పోక్సో చట్టం , బాల్య వివాహాలు, ఎం.వి ఆక్ట్,ఎన్.డి. పి.ఎస్, సైబర్ క్రైమ్ సంబంధిత అంశాలపై,చట్టాల పై పూర్తిగా వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐబిక్షం,షరీఫ్,మారయ్య, వసి,తబిత,రాజేశ్వరి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ కవిత అరెస్టు పట్ల ఖండన

**తాజా మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

సంస్థాన్ నారాయణపురం, మార్చి 16, (ప్రజాజ్యోతి) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కేంద్ర ప్రభుత్వ అధీనంలోని ఈడి అధికారులు అరెస్టు చేయడం పట్ల తాజా మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్ ఖండించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే కవితను తప్పుడు కేసులలో ఇరికించి అరెస్టు చేయించారని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత వేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణలో ఉండగానే ఎన్నికల నోటిఫికేషన్ కు ఒక రోజు ముందు కావాలనే అరెస్టు చేశారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీని అణిచి వేయడానికి కల్వకుంట్ల కవితను పావుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందడానికి ఇలాంటి చిల్లర రాజకీయాలను మోడీ ప్రభుత్వం చేయడం దారుణం అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి చేసే దుర్మార్గాలను ప్రజలు చూస్తున్నారని వారికి భవిష్యత్తులో తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు.

# కవిత అరెస్టును నిరసిస్తూ ర్యాలీ, ధర్నా



మిర్యాలగూడ, మార్చి 16, ( ప్రజా జ్యోతి ): బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ,ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సాగర్ రోడ్ ఫ్లైఓవర్ వద్దకు చేరుకున్న టిఆర్ఎస్ నాయకులు ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ కవితను ఈడి అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. సుప్రీంకోర్టు నుండి గతంలో ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని కాదని ఈడీ అధికారులు మహిళ అని చూడకుండా అరెస్టు చేసి ఢిల్లీకి తరలించడం అన్యాయమన్నారు.బిఆర్ఎస్ పార్టీ ని అనగదొక్కేందుకు కాంగ్రెస్ బిజెపిలు కలిసి ఈ డి, సిబిఐ పేరిట దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి గురి చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. కవిత అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజి నాయక్, ఆంగోతు హాథిరాం, మట్టపల్లి సైదులు, పేలపోలు తిరుపతమ్మ, పెండ్యాల పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

**చిలుకూరు మండలం మిట్స్ ఫార్మసీ కళాశాలలో జాబ్ మేళాలో పాల్గొన్న విద్యార్థులు**



చిలుకూరు : మార్చి 16 (ప్రజాజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతి రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మిట్స్ ఫార్మసీ కళాశాలలో ప్రముఖ మెడ్ ప్లస్ రిటైల్ కంపెనీ వారు కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాషా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న అన్ని వసతులు ఉపయోగించుకోవాలని, ప్రధానంగా డిజిటల్ లైబ్రరిని ఉపయోగించుకోవాలని సూచించారు. క్యాంపస్ ప్లేస్ మెంట్లో వీరికి రాత పరీక్ష, ఇంటర్వ్యూ గ్రూప్ డిస్కషన్ తదితర పద్ధతిలో 24 మంది విద్యార్థులను కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేసి వీరికి ఉద్యోగ నియమాక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, ఫార్మసీ కళాశాల డీన్ రాములు, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, కంపెనీ ప్రతినిధులు తాజుద్దీన్, శైలేష్, వివిధ విభాగాల అధిపతులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలి

**చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీవో గిరిబాబు**



చిలుకూరు : మార్చి 16 (ప్రజాజ్యోతి): ఆదర్శ పాఠశాల కమిటీలను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సంఘ బంధం అధికారులు, పాఠశాల హెచ్ఎమ్ లకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో సంఘ బంధం అధ్యక్షురాలిని పాఠశాల ఎస్ఎమ్ సీ చైర్మన్ గా, హెచ్ఎమ్ ను కన్వీనర్ గా, పాఠశాలలోని తరగతికి ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులను సభ్యులుగా నిబంధనల ప్రకారం నియమించాలని అన్నారు. ఎస్ఎమ్ సీ కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ దుర్గాప్రసాద్, ఎంపీవో ఇబ్రహీం, సీసీలు కందుకూరి గురుమూర్తి, స్వరూప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంఘ బంధం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు దామరచర్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

దామరచర్ల, మార్చి 16, ( ప్రజా జ్యోతి): మరమ్మత్తుల నేపథ్యంలో శనివారం దామరచర్ల పట్టణ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ హబీబ్ అబ్దుల్లా తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని తెలిపారు.

# బైకు, ట్రాక్టర్ ఢీ ఇద్దరికి గాయాలు



మోతె మార్చి 16 ( ప్రజాజ్యోతి ): సూర్యాపేట – ఖమ్మం జాతీయ రహదారి 365 బిబి హైవే వెంట రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది . వివరాల్లోకెల్లాగా ఖమ్మం జిల్లా పోలేపల్లి రూరల్ మండలానికి చెందిన అఖిల్ (25)తండ్రి అశోక్ గోపీచంద్ (23)తండ్రి రామాచారి వీరిద్దరూ హైదరాబాద్ కు బ్రతుకు దెరువు కోసం వెళ్తుంటే మార్గం మధ్యలో మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు వద్ద ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర ప్రమాదం జరిగింది. వెంటనే అక్కడి స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడం గాయాలతో ఇబ్బంది పడుతున్న వ్యక్తులను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇద్దరిలో ఒకరికి కాలు విరిగినట్లు వైద్యులు తెలిపారు. ఆర్ అండ్ బి రహదారి 1033 సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేశారు.



# పోషక పదార్థాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ సిడిపిఓ డి. కిరణ్మయి**



పెన్ పహాడ్ మండలం మార్చి 16(ప్రజా జ్యోతి): పిల్లల్లో పోషకాహార లోపంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి బరువు తక్కువగా ఉండడం, ఎదుగుదల లోపించడం తదితర సమస్యలు తలెత్తుతున్నాయి. బాలల్లో పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2018 లో పోషణ అభియాన్ ను ప్రారంభించి మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తోంది,ఈ మేరకు మండలంలో మార్చి 09 నుండి మార్చి 23 వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా శనివారం సూర్యాపేట అర్బన్ ప్రాజెక్ట్ పెన్ పహాడ్ సెక్టార్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం – 2లో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కిరణ్మయి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గ్రామాల్లో పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారికి అందించాల్సిన పౌష్టికాహారం పై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు ఇందుకోసం ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించామన్నారు.కలెక్టర్ ఎస్ వెంకటరావు ఆదేశాలతో పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పోషక విలువలు అధికంగా ఉన్న చిరుధాన్యాలైన కొర్రలు,అరికలు, జొన్నలు, సజ్జలు,రాగులు, కుసుమలు, అండు కొర్రలు తదితర తృణ ధాన్యాలతో 30 రకాల పదార్థాలను తయారు చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం వెంకటమ్మ, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఎల్ కృష్ణ, అర్బన్ ప్రాజెక్టు డీఈవో ఝాన్సీ, అంగన్వాడీ టీచర్స్ భాస్కరమ్మ, సుజాత, జానీ బేగం, మంజుల, ఊర్మిళ, విజయ, లలిత మరి కొంతమంది అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాలలో మహిళా సాధికారత సాధించాలి పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం 2 కు విచ్చేసిన జిల్లా మహిళా సాధికార సంస్థ డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించడానికి సామాజిక, ఆర్థిక సహా జీవితంలో అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళ అభివృద్ధి చెందడానికి మేము తోడ్పాటునందిస్తామని తెలిపారు. వీరితోపాటు ఎస్ఎఫ్ఐ తేజస్విని, జండర్ స్పెషలిస్ట్ వినోద్, ఎన్ భవ్య తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారులు కృషి చేయాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



నల్లగొండ మార్చి 16(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు తక్షణమే వారికి కేటాయించిన సెక్టర్ కు సంబంధించిన వల్నరబిలిటీ మ్యాపింగ్ ను రూపొందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో సెక్టోరల్



అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెక్టోటల అధికారులు వారి సెక్టార్ కు కేటాయించిన పోలీసు అధికారులతో కలిసి సంయుక్తంగా వారి సెక్టార్ ను సందర్శించి మంగళవారం లోపు వల్నరబిలిటీ మ్యాపింగ్ పంపించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఇందుకు వారు సమర్పించే వల్నరబులిటీ మ్యాపింగ్ అత్యంత ముఖ్యమని అన్నారు. అదనపు ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,ఆర్డీవోలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట మార్చి 17 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలంలోని జనం పెల్లి గ్రామానికి చెందిన పోషబోయిన లింగయ్య కుమారుడు మహేష్ వివాహము చిట్యాల పట్టణ కేంద్రంలో బి.ఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యహౌ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

రామన్నపేట మండలంలోని జనం పెల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు వంగాల యాదయ్య యాదమ్మకుమారుడు బాబువివాహం రామన్నపేట పట్టణ కేంద్రంలో జేపీ ఫంక్షన్ హాల్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యహౌహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, నాయకులు కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, కావటి లింగయ్య, నల్ల సైదులు, వంగాల సంపత్, గట్టు శేఖర్, గట్టు స్వామి, బందెల సురేష్ ,బందెల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కస్టమ్ మిల్లింగ్ రైస్ సి ఎం ఆర్, వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధించాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్**



నల్లగొండ మార్చి 16(ప్రజాజ్యోతి): 2023-24 వానాకాలానికి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్ హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2023-24 వానాకాలం సి ఎం ఆర్ మిగిలిపోయిన 2 లక్షల759 మె. టన్నుల ను వేగవంతం చేసి ఎఫ్ సి ఐ పంపించాలని కమిసినర్ ఆదేశించారు. ఇందుకుగాను ప్రతిరోజు 3000 మె. టన్నులు లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. 2022-23 యాసంగి సి ఎం ఆర్ మిల్లర్ల నుండి సక్సెస్ ఫుల్ బిడ్డర్లకు ధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. 2023-24 యాసంగి ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తో పాటు, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డి ఎం నాగేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం



పెన్ పహాడ్ మండలం మార్చి 16(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఈఓ చంద్రశేఖర్ రాజు వారి తల్లిదండ్రులు తంగేళ్ల వెంకట లక్ష్మమ్మ ,లక్ష్మణ రాజు పేరున మండలంలోని 11 పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈవిద్యా సంవత్సరం 325 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్,పెన్నులు,పౌచ్ ,మొదలగు పరీక్ష సామాగ్రి అందజేసినారు.ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అందజేసినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తాహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి. మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు చంద్రశేఖర్ రాజు వారి అమ్మానాన్నల పేరున విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించడం అభినందనీయమని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యార్థులందరూ చక్కగా చదివి 10వ తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు. అనంతరం చంద్రశేఖర్ రాజు ను సన్మానించినారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకరికంటి రవి, మండల నోడల్ ఆఫీసర్ వస్రం నాయక్,ప్రమీల ,ఆసియా,జమాల్ షరీఫ్ ,సంధ్యారాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గాలికుంట నివారణ టీకాలు వేస్తున్న వైద్యాధికారి

తిరుమలగిరి మార్చి 16 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ పట్టణంలోని తిరుమల హిల్స్ కాలనీలో పశువులకు గాలి కుంట వ్యాధి సోకకుండా వ్యాధి నివారణకు టీకాలు



వేసిన వైద్యాధికారి డాక్టర్ రజిత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశుపోషకులు ఈ వ్యాధి సోకితే పశువుల నోరు కాలిగిట్టల మధ్య పుండ్లు రావడం 104 జ్వరం ఉండడం గాలికుంటు వ్యాధి వంటి లక్షణాలు అన్నారు. ఈ వ్యాధి సోకిన పాడిపశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందని ప్రతి ఒక్కరూ పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు

# టెయిల్ పాండ్ ప్రాజెక్టు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు -ఎస్ ఐ హరిబాబు

అడవిదేవులపల్లి ( మిర్యాలగూడ), మార్చి 16, ( ప్రజా జ్యోతి ): ఈనెల 18న పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్ర సరిహద్దుగా ఉన్న టెయిల్ పాండ్ ప్రాజెక్టు వద్ద శనివారం ఇండో టిబెటన్ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై




హరిబాబు తెలిపారు. ఒకవైపు తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు, మరోవైపు ఆంధ్రప్రదేశ్లో పార్లమెంటుతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రాజెక్టు నుండి ఎలాంటి అక్రమ రవాణా మద్యం, నగదు తరలింపు జరగకుండా నిరంతరం కేంద్ర బలగాలు పహారా నిర్వహిస్తాయని తెలిపారు.ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

# సిసి రోడ్ పనులు ప్రారంభం

పెన్ పహాడ్ మండలం మార్చి 16(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశయ్య, మాజీ జెడ్పిటిసి పిన్నెని కోటేశ్వరరావు, దొంగరి వెంకన్న, సైదులు,రవి, నవీన్, మధు ప్రవీణ్, శ్రీను ఉపేందర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పక అప్డేట్ చేసుకోవాలి

**వ్యాపారస్తులు రెసిడెన్సిల్ సిలెండర్ వినియోగించవద్దు.**

**అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎల్.లత.**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 16 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో గ్యాస్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ అప్ డేట్ తప్పక చేయించుకోవాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత సూచించారు.కలెక్టరేట్ లోని గ్యాస్ డీలర్స్,సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యాపారస్తులు కమర్షియల్ సిలెండర్ మాత్రమే వాడాలని సూచించారు. గ్యాస్ అందించుటలో వినియోగదారులకు మెరుగైన సేవాలందించాలని,గ్యాస్ బాయ్స్ తో ఇబ్బందులు ఎక్కడకుండా రాకుండా డీలర్లు,సంబంధిత అధికారులు చూడాలని అన్నారు.ఒక సంవత్సరానికి వినియోగదారులు 12 వరకు వినియోగించుకోవచ్చని అలాగే హెూటల్స్,వ్యాపారస్తులు రెసిడెన్సిల్ సిలెండర్ వాడితే చర్యలు తీసుకుంటామని సూచించారు.ఈ సమావేశంలో డి.ఎస్.ఓ మోహన్ బాబు, అసోషియేషన్ అధ్యక్షురాలు కొటేశ్వరి,వివిధ కంపెనీల గ్యాస్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు విధిగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి మండల పశు వైద్య అధికారి శంకర్



మఠంపల్లి మార్చి 16 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండల కేంద్రంలో జరిగే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు శనివారం మండల పశు వైద్య అధికారి డాక్టర్ కే శంకర్ ప్రారంభించారు.ప్రతి ఒక్క పాడి రైతు ఈ టీకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల పశువైద్యాధికారి డాక్టర్ శంకర్ తెలిపారు.గేదెలు,ఆవులు సుడి గేదెలకు,సుడి ఆవులకు కూడా టీకాలు వేయించుకోవచ్చు అని తెలిపారు.మరో రెండు రోజులు కూడా మండల కేంద్రంలోని గాలికుంటు వ్యాధులు వేయబడునని శనివారం 18 ఆవులు 75 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టికాలు వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మరియు గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరబండలో పోలీసులు కవాతు



కోదాడ టౌన్ మార్చి 16( ప్రజా జ్యోతి): జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ నిరంతరం నిఘా నిర్వహిస్తుందని గ్రామీణ సీఐ రజిత రెడ్డి అన్నారు. శనివారం కోదాడ మండలం కొమరబండలో పోలీసు బలగాల కవాతు నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసు కవాతు లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో అల్లర్లు సృష్టించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు అనుమతి లేని వ్యాపారాలు నిర్వహిస్తే జైలు శిక్ష తప్పదు అన్నారు. అసాంఘిక కార్యకలా పాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పట్టణ శివార్లలో ముమ్మర వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

## పెరిక కుల బోర్డు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**గోదాసు శ్రీమన్నారాయణ మాజీ టెలికాం బోర్డు మెంబర్**



రామన్నపేట మార్చి 15 ప్రజా జ్యోత: రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పెరికకుల సభ్యులు పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుచేసి క్యాబినెట్లో ఆమోదం పొందడానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు పొన్నం ప్రబాకర్ దూదిల్ల శ్రీధర్ బాబు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లకు మాజీ టెలికాం బోర్డు మెంబర్ గోదాసు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ. జిల్లాలోని పెరిక కులస్తు ల అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నమని అన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఏ ఒక్కరు మా గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఈ కార్పొరేషన్ మా చిరకాల కోరిక అని అన్నారు .ఈ బోర్డు ద్వార మా అందరిలో ఆత్మవిశ్వాసంతో ఎంతో ఉన్నత స్థనాలకు చేరుకుంటామని అన్నారు మా పెరిక కులస్తులం అందరం కలిసి రాబోయే యంపి మరియు స్థానిక ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాడానికీ మావంతు సహాయ సహకారాన్ని అందిస్తామని.

నిర్మోహమాటంగా తెలియచేయుచున్నా మనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ రైల్వే బోర్డు మెంబర్ గోదాసు సుగ్రీవులు, కోట సుధాకర్, గోదాసు పృథ్వీరాజ, గోదాసు శ్రీనివాస్, ఎగ్గే రాజు, బాల్తు నాగయ్య, గోదాసు సాయి, కండే పరశురాములు, కోట నరేందర్, ముత్తినేని మల్లేశం, మునీశ్వర్, గట్కా నవీన్, కోట రవి, బుర్రి ఉపేందర్, కానుగంటి మలిశెట్టి,హోతదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**అఖిలపక్ష సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు**



మిర్యాలగూడ,మార్చి 16,( ప్రజా జ్యోతి ): కేంద్ర ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నేటి నుండి పోలింగ్ జరిగే వరకు ఎన్నికల కోడ్ అమలుకు రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు కోరారు. శనివారం స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలకు అనుమతులు తీసుకుని నిర్వహించాల్సిఉంటుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, తహసీల్దార్ ఎన్. హరిబాబు, సీఐలు కె. వీరబాబు, నాగార్జున,సుధాకర్ ఎస్ఐలు నరేష్, విజయ్ కుమార్,కృష్ణయ్య,శ్రీను నాయక్,ఇరుగు రవికుమార్, డిఎఓ లక్ష్మి, ఎన్నికల ఉప తహసీల్దార్ కల్పన, ఎస్ఎ జానిషరీఫ్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ గంధం రామకృష్ణ, బలగ్గురు శ్రీనివాస్, టిడిపి నాయకులు కాసుల సత్యం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎండి. ఖుతుబుద్దీన్, బిఎస్పీ నాయకులు దినేష్, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్ లు పాల్గొన్నారు.

తొలుత మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లోని 10మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓల, మూనిసిపల్ కమీషనర్ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణాల్లోని వార్డుల్లో, గ్రామాల్లో ఎన్నికల ప్రచార రాతలు చెడిపేయాలని, రాజకీయ పార్టీల, నేతల ఫోటోలున్న ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశించారు. పోలింగ్ బూత్ లలో కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాహ్ హలీమ్



**రంజాన్ మాసంలో రుచికరమైన హలీం**

కోదాడ టౌన్ మార్చి 16 ( ప్రజా జ్యోతి): రంజాన్ పండుగ సందర్భంగా జోరుగా కింగ్స్ హలీం స్టాల్ ను మహారాజ క్యాటరర్స్ %cc% ఈవేంట్స్ అధినేత మహ్మద్ షాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరానికి ధీటుగా కోదాడ పట్టణంలోని బి యస్ యన్ యల్ ఆఫీస్ ప్రక్కన కింగ్స్ కేఫ్ వద్ద ఏర్పాటు చేసిన హలీం స్టాల్ ను ప్రారంభించి మాట్లాడారు. రంజాన్ మాసంలో హైదరాబాద్ వంటమాస్టర్లతో పట్టణ ప్రజలకు రుచికరమైన చికెన్ హరీస్, మటన్ హలీమ్ అందించడమే ధ్యేయంగా ఈ స్టాల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. వారు ఈ రంగంలో గత పది సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో షాకీర్, ఆసిఫ్ బాబా, సోని తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకాన్ని నీరుకార్చడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర



గరిడేపల్లి : మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీరుకార్చడానికి కుట్ర చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకి రోజువారి 600 రూపాయలు ఇవ్వాలని,సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు,కేరళ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం ప్రతి కార్మికునికి రోజుకు 600రూపాయలు చెల్లిస్తుంటే మన రాష్ట్రంలో క్యూబిక్ మీటర్ల చొప్పున ఇవ్వటం సరి కాదని అన్నారు.మహాత్మా గాంధీ పేరుతో తెచ్చిన ఈ పథకాన్ని తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఉపాధి హామీ పథకానికి క్రమేపీ నిధులు తగ్గిస్తూ పూర్తిగా ఈ పథకాన్ని నిర్మూలించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు అయ్యేటట్టుగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి ఉపాధి హామీ కూలీకి 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని,ఉపాధి హామీ పథకంలో భాగంగా కార్మికులు వాడే ప్రతి వస్తువును ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు.అంతేకాకుండా పనిచేసే దగ్గర మంచినీటి సౌకర్యం,నీడ కొరకు టెంటు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న,కోల నాగమణి,గుండు వెంకటేశ్వర్లు,నీలమ్మ, రాయిరాల శీను,మీసాల మట్టయ్య,మాజీ సర్పంచ్ కవిత,రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

**కేంద్ర దిష్టిబొమ్మను దగ్ధం**



భూదాన్ పోచంపల్లి మార్చి 16 (ప్రజాజ్యోతి) : ఢిల్లీ లిక్కర్ స్కాం కేస్ లో ఈడి అధికారులు శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడంపై బిఆరెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈడిని తన సొంత జేబు సంస్థలా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుందని, సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ కు ఒక రోజు ముందు కవితను అరెస్టు చేయడం, కేంద్ర ప్రభుత్వం అలంబిస్తున్న చర్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కవిత అరెస్ట్ సాకుతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఓట్లు దండుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల కుట్ర రాజకీయాలను సాగనివ్వమని హెచ్చరించారు. అనంతరం కేంద్రం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి బిఆరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కౌన్సిలర్స్ సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల బలరాం దేవరాయ కుమార్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి రైతు సమన్వయ సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి బత్తుల శ్రీశైలం గౌడ్ బిఆరెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజానికి నష్టం కల్గించే కేసుల పరిష్కారం అసమంజసం

**ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు**



మిర్యాలగూడ,మార్చి 16,(ప్రజాజ్యోతి): సమాజానికి నష్టం కలిగించే కేసుల పరిష్కారం అసమంజసమని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడుతూ హత్యలు, అత్యాచారాలు తదితర ఘోర నేరాలలో రాజీ అనేది సమంజసం కాదని ఆయన అన్నారు. తీవ్రత లేని కేసులు పరిష్కరించుకుని సుఖశాంతులతో జీవించాలని కోరారు. గ్రామ స్థాయిలో సమస్యలు పరిష్కరించుకోవాలని పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టు తిరిగి ఆర్థికంగా, మానసికంగా నష్టపోవద్దని సూచించారు. పెండింగ్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. ఆయా కోర్టుల్లో ఎ డి జె వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమబాల, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి పాల్గొనగా సుమారు 625 సివిల్, క్రిమినల్, పిఎల్సి, ఎంవీ యాక్ట్ తదితర కేసులను పరిష్కరించారు. లోక్ ఆదాలత్ లో హాజరైన ప్రజలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ వారు మధ్యాహ్న భోజనం అందించారు. అదాలత్ లో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, సీఐలు వీరబాబు, నాగార్జు న, బార్ కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొంక వెంకన్న, ఆదాలత్ సభ్యులు ఎల్ అంజయ్య, కుమార్ రెడ్డి, ప్రభాకర్, జ్యోతి, భవాని, మల్లేష్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బోరు పక్కనే బోర్ వేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి



మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి): మునగాలమండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ప్రభుత్వ స్కూల్ లో ఉన్న బోరింగ్ పక్కనే మరో వ్యక్తి బోర్ వేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామ ప్రజలు అధికారులు ఎంత చెప్పినా వినకుండా తన ఇష్టానుసారంగా బోరు వేయడం సరికాదని గ్రామ ప్రజలు యువకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేతకు ప్రహరీ గోడ పక్కన వేసిన బోర్ ను వెంటనే సీజ్ చేయాలని గ్రామ ప్రజలు యువకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ ప్రభుత్వ బోరు పక్కన బోరు వేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఎటువంటి అనుమతి లేకుండా బోరు వేయడం సరికాదని అన్నారు. వెంటనే బోర్ వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని బోర్ను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి దుర్గయ్య, పడిశాల లచ్చయ్య, వెంకులు, ఉపేందర్ ,శ్రీకాంత్, నాగరాజు, గురవయ్య, సురేష్, స్వామి, సింహాద్రి, వినయ్, సందీప్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికారులు

మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి): ఈనెల 18వ తారీకు నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున మండలంలోని పరీక్షా కేంద్రాలను మండల అధికారులు పరిశీలించి గవర్నమెంట్ పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ



కార్యక్రమంలో మునగాల మండల రెవెన్యూ అధికారి వి ,ఆంజనేయులు, మండల విద్యాశాఖ అధికారి సలీం షరీ, మండల పరిషత్ అధికారి కే. రమేష్ దీన్ దయాల్, మునగాల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ



మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలో ముకుందపురం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బాదే అంజి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫ్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బండారు నవీన్ పులగం రవీందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి



మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో ఎస్సీలకు సంబంధించిన అంబేద్కర్ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నేషనల్ హైవే విస్తరణలో కోల్పోయిన భవనాలు నిర్మించడానికి సరైన స్థలా లేక నేటికీ ఆ భవన నిర్మాణాలు జరగలేదు అని మునగాల గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి సభ్యులు శనివారం నాడు మునగాల తాసిల్దార్ కు నేషనల్ హైవే పక్కన ఉన్న విద్యుత్ ఉపకేంద్రం ఎదురుగా ఉన్న పాత ఎమ్మార్వో కార్యాలయం ఖాళీ స్థలం మరియు లిఫ్ట్ ఇరిగేషన్ గోడౌన్ ఖాళ స్థలాలు నిరుపయోగంగా ఉన్నందున వెంటనే ఆ స్థలాలను ఈ భవన నిర్మాణాలకు కేటాయించాలని మునగాల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎల్పి రామయ్య,ఎల్ నాగబాబు,ఎల్ రాజేష్,గట్టు గురుమూర్తి యాతాకుల శ్రీకాంత్,వై రవి,ఎల్ ఈదయ్య,ఎల్ చిన్న,సోంపంగు లింగయ్య, బండారు సుధాకర్,ఎల్ నవీన్, జి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## 540 సర్వేనెంబర్ గల భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**ఇస్లావత్ బాలాజీ నాయక్**

మఠంపల్లి మార్చి 16 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలంలో గల 540 సర్వే లోని గుర్రంబోడు భూ నిర్వాసితులకు న్యాయం చేయలని గుర్రంపోడు భూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఇస్లావత్ బాలాజీ నాయక్,మరియు తెలంగాణ ప్రజల సమితి రాష్ట్ర అధ్యక్షులు సోమాగాని నరేందర్ లు శనివారం మఠంపల్లి మండల తాసిల్దార్ ను కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 540 సర్వే నెంబర్ భూములపై జరిగిన ఘటనలు రైతులపై దాడులు, అక్రమ అరెస్టులు ఇద్దరు తాసిల్దార్ సస్పెండ్ల గురించి వారికి వివరించడం జరిగిందాని అదేవిధంగా గతంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి జరిపిన భూ సర్వే రిపోర్టను బహిర్గతం చేసి నాగార్జున సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులను గుర్తించి వారికి పట్టాలు పట్టాలు అందజేసి న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో ఈ విషయంపై కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో కలిసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు



## బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బాల బాలికలకు ప్యాడ్స్ పెన్నులు పంపిణి

**బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు**



మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి):-మునగాల మండల కేంద్రం లోని లిట్రినీటి హై స్కూల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలనందు పదవతరగతి విద్యార్థిని, విద్యార్థులకు 10 మందికి ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్, ఏరైజార్స్, పెన్సిల్స్,శాప్సనార్స్ లు బేతెస్థ మినిస్ట్రీస్-సూర్యాపేట వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ - కరుణ శ్రీ అందించరు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ మతి ముల్లంగి జానకి వనజ విద్యార్థులకు హల్ టికెట్స్ ప్రదానం చేశారు. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పరీక్షలు బాగా రాసీ 10 కి 10 శాతం మార్కులు తీసుకురావాలని మరియు ట్రినీటి హై స్కూల్ పాఠశాలకు 100 % ఉతిర్ణతను సంపాదించాలని, టీచర్స్ కు తల్లి తండ్రులకు మంచి పేరు ను తీసుకురావాలని భౌవిషత్ లో మీరు ఉన్నత స్థాయికి చేరాలంటే పదవతరగతి మార్కులు ఎంతో ఉపయోగపడతాయనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రినీటి ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ లిడైరెక్టర్ ముల్లంగి జానకి వనజ, ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డా.ముల్లంగి జాకబ్ రాజు, ఉపాధ్యాయులు కె. వీరాస్వామి, సావిత్రి, శిరీష తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు సహాయం చేసిన డా.మహానంద చౌదరి ఔదార్యం అభినందనీయం

**సామాజిక వేత్త హమీద్ షేక్**

మిర్యాలగూడ, మార్చి 16, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణానికి చెందిన కృష్ణ సాయి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మహానంద చౌదరీ ఔదార్యం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని జిల్లా సోషల్ సర్వీస్



ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 12 నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ మహానంద చౌదరీ ముందుకొచ్చారని,శనివారం స్థానిక విద్యానగర్ కాలనీలో రంజాన్ కిట్ల పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేస్తున్న డాక్టర్ మహానంద చౌదరీ సేవలు అభినందనీయం అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను,వహీద్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.




# కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ రాస్తారోకో

మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి): తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ నీ ఎదుర్కోలేక రాజకీయంగా దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా ప్రధాని మోడీ కేంద్ర సంస్థలను తన ఆధీనంలోనే ఉంచుకొని రాజకీయ ప్రత్యార్థులపై దర్యాప్ సంస్థలను అక్రమంగా ఉసిగొలిపి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసు పెట్టి సుప్రీంకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా ఈడీ సోదాల పేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.శనివారం మునగాల లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు,రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా రాస్తారోకోను ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఎదురుకోలేక మోడీ కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు చేసి తెలంగాణను అన్యాయం చేయాలని సంకల్పంతో రాజకీయ చదరంగం లో భాగంగా అరెస్టు చేయటం అక్రమమని అన్నారు, ఈడి కవితను అరెస్టు చేయమని సుప్రీంకోర్టుకు అపిడవిట్ ఇచ్చి తీరా లోకసభ ఎన్నికలకు ముందు కేసిఆర్ ను బిఆర్ఎస్ ను రాజకీయంగా దెబ్బతీయాలని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మోడీ చీకటి ఒప్పందంలో భాగంగా అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షల కోసమే, మోడీ ప్రభుత్వం కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు.ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ కాంగ్రెస్ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఎవరు కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు.ఈ వ్యవహారం పై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు.కవిత వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్ మునగాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి,ఆకుపాముల తాడ్వాయి సింగిల్ విండో చైర్మన్ లు రామ్ రెడ్డి, టీ సీతారాములు, కోల ఉపేందర్, లక్య నాయక్,వుడుమ్ కృష్ణ, ఏల్పీరామయ్య, గన్నా నర్సింహరావు,యల్ నాగ బాబు, నాగిరెడ్డి,కుప్పి రెడ్డి నవీన్ రెడ్డి, నాగుల్ పాషా, ఎస్కే సైదా, చెన్నారెడ్డి,ఎల్ రాజేష్,గట్టు గురుమూర్తి,వై రవి,వై శ్రీకాంత్,ఎల్ ఈదయ్య, లింగయ్య, బండారు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## బిటి రోడ్లు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి

మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలో మునగాల నుండి తాడ్వాయి వయో మొద్దులచెరువు వరకు సుమారు 3 కోట్లు వరకూ బిటి రోడ్లు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సచివాలయంలో మండల వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి సహకారంతో రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,బిటి రోడ్లు ఎస్టిమేషన్ కాపీని చీఫ్ సెక్రటరీ పంపించారని తెలిపారు.

## 3-6 ఏళ్ల పిల్లలను అంగన్వాడీలకు పంపించాలి

**తహశీల్దార్ కృష్ణయ్య**

**ఆటపాటల ద్వారా కూడా విద్యను నేర్పించవచ్చు**

నిడమానూరు,మార్చి16(ప్రజాజ్యోతి ):3-6 ఏళ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య అన్నారు.శనివారం నిడమనూరు సెక్టార్ ఐసిడిఎస్ పరిధిలోని బంకాపురం, నిడమనూరు రాంనగర్ కాలనీ, అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ ఈసిసిఈడే ప్రోగ్రాంలో నిర్వహించారు . అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ సందర్భంగా 3-6 ఏళ్ల పిల్లలను అంగన్వాడీలకు పంపించాలని అవగాహన కల్పించారు.అదేవిధంగా పోషణ పక్వాడ లో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను నేర్పించబడుతుందని పేర్కొన్నారు .ఈ విద్య వల్లన ఆ పిల్లలకు శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.దీనితో పాటుగా అంగన్వాడి లో పోషక ఆహారం ఇస్తారని గర్భిణీ, బాలింతలు ,కిశోర బాలికలు, పిల్లలు ఆహారం తీసుకోవాలని గర్భిణీ, బాలింతలు ,కిశోర బాలికలలో రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఐరన్ ఉండే ఆహారము ఎక్కువగా తీసుకోవాలన్నారు .చిరుధాన్యాలను ప్రతి ఒక్కరు తప్పనిసరి భోజనంలో తీసుకోవడం వల్లన క్యాన్సర్ , ఊబకాయం లాంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గంధం పద్మావతి,సూపర్వైజర్ సైదాబేగం అంగన్వాడి టీచర్లు , తల్లులు, గ్రామస్థులు, విద్యార్థులు , తదితరులు, పాల్గొన్నారు.








## తెలుగు వారి కోసం పోరాడిన మహాపురుషుడు

**అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి**

మునగాల మార్చి 16 (ప్రజా జ్యోతి): వాసవి క్లబ్ మునగాల వారి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఈరోజు స్థానిక మునగాల లో రచ్చబండ దగ్గర మరియు ఎం పి డి ఓ కార్యాలయం లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళ్లులు అర్పించడం జరిగింది .ఆమరణ నిరాహారదీక్ష వారి త్యాగం మరువు లేనిది, ఆర్యవైశ్య పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి , వాసవి క్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, ఆర్యవైశ్య పెద్దలు పి వీ డి ప్రసాద్, చిల్లంచర్ల ప్రభాకర్ , కుక్కడపు పిచ్చయ్య , చిల్లంచర్ల శ్రీనివాస్ , కందిబండ మంగేష్ , కందిబండ శ్రీనివాస్ , చక్క కిషోర్ , బ్రాహ్మదేవర అఖిల్ , మద్ది సతీష్ , గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు